# రైక్వారణ్యం

'ప్రవాసి'



ప్రాచీనకాలంలో మహాదాని మహాచక్రవర్తి జనశృతి ప్రజలను కన్నబిడ్డలకన్న మిన్నగా భావించి రాజ్యపాలనంచేసేవాడు. తాను సమర్పించిన భోజనమే ప్రజలందరికి లభించాలనే కోర్కెతో రాజ్యంలో అన్ని చోట్లా ధర్మశాలలు, జలాశయాలు నిర్మించి ప్రజలందరకు భోజన భాజనాదికాలకు అన్ని విధాలా ఏర్పాట్లు చేయించాడు.

ఒకరోజు రాత్రివేళ కొన్ని హంసలు ఎగిరివచ్చి జనశృతి రాజమహలు శిఖరాల మీద కూచున్నాయి. "వినరా భల్లాక్ష ఓ భల్లాక్షా చూడు రాజాజనశృతి తేజం అత్యంత పర్యాప్తమయ్యింది. మరిచిపోయి ఆ తేజాన్ని స్పర్శించకు. ఆ తేజాన్నంటుకుంటే అది నిన్ను భస్మీభూతం చేస్తుంది సుమా" అని వెనక వరసలో కూచున్న ఓ హంస చెప్పింది.

ఈ మాటలు వింటూ ముందుకూచున్న భల్లాక్షనామక హంస "అరే ఈ రాజత్యంతతుచ్ఛుడు నీకు ఆ బండివాడు రైక్వుడి గురించి తెలియదనుకుంటాను. అందువల్ల రైక్వుడి ముంధు అత్యల్ప తేజస్వియైన జనశృతిని ప్రశంసిస్తున్నావు." అన్నది.

ఈ మాటలు వింటూ వెనకాల కూచున్న హంస "అన్నయ్యా ఆ బండివాడు రైక్వుడు ఎట్లాంటివాడు అతని వైశిష్ట్యం ఏమిటి? " అని ప్రశ్నించింది. ముందు కూచున్న హంస "తమ్ముడూ ఆ రైక్వుడి మహిమని ఎట్టావర్ణించగలను. జూదరి పాచికలు విసిరి తక్షణం గెలిచేటట్టుగా సమస్త ప్రజానీకం చేసే సత్కర్మల ఫలం రైక్వుడికి అనాయాచితంగా లభిస్తుంది, తక్షణమే వాస్తవమైన ఏతత్త్వం రైక్వుడికి ఎరుకో, ఆ ఎరుక కలవారందరికీ రైక్వుడి మల్లే సమస్త ప్రజానీకం చేసే సత్కర్మల ఫలం లభ్యమవుతుంది" అని చెప్పింది.

జనశృతి శయ్యపై పవళించి ఈ మాటలన్నీ వింటూవున్నాడు. ప్రాతఃకాలం మేల్కొంటూనే తన సేవకులను పిలిచి "మీరు బండివాడు రైక్వుడి చెంతకిపోయి రాజా జనశృతి వారిని దర్శించకోరుతున్నారని తెలుపండి" అని ఆదేశించాడు. రాజాజ్ఞానుసారం సేవకులు అన్నిచోట్ల గాలించి వెతికారు కాని రైక్వుడి జాడ తెలియరాలేదు. జనశృతి యోచనలో పడ్డాడు. సేవకులు రైక్వుడికోసం గ్రామాలు నగరాలు వెతికారు. కానిరైక్వుడు బ్రహ్మవేత్త కావడాన బ్రహ్మవేత్తలకు నివాస యోగ్యమైన అరణ్యాల్లో నదీతీరాల్లో సమస్తమైన ఏకాంత స్థానాల్లో రైక్వుడి నివాసం తప్పక వుంటుందన్న నిశ్చయానికి వచ్చి. సేవకులను పిలిచి బ్రహ్మవేత్తలు నివసించడానికి సముచితమైన స్థానాల్లో రైక్వుడి నివాసాన్ని వెతికి తానిచ్చిన సందేశాన్ని అందజేయమని ఆదేశించాడు జనశృతి. సేవకులు వెతికి వెతికి చివరకి ఒక నిర్జన స్థానంలో బండినానుకు వీపుగోక్కుంటూ కూచున్న రైక్వుడ్ని కలిసి "బండివాడు రైక్వులు తమరేనా" అని ప్రశ్నించారు మునివర్యులు నేనే రైక్వుడి"నని జవాబిచ్చారు.

సమాచారం విదితమైన జనశృతి ఆరువందల ఆవులు, ఒక సువర్ణహారం, గుఱ్ఱాలు లాక్కుపోయే రథాన్నివెంట పెట్టుకుని, రైక్వుడి స్థానాన్ని చేరుకుని, రైక్వమునికి చేతులు మోడ్చి వందనాలు చేసి "భగవాన్ ఈ ఉపాయనాలు తమ చరణాల చెంత సమర్పితాలు. వీనిని స్వీకరించి మీరే దేవతల ఉపాసనం చేస్తున్నారో, ఆ ఉపాసనా పద్ధతి నాకు ఉపదేశించండి." అని వినమ్ర నివేదనం చేశాడు.

"క్షుద్రుడా ఈ ఆవులూ, హారాలూ రథం నీ దగ్గరే వుంచుకో నాకు వీటి అవసరం లేదు." అన్నారు రైక్వులు. ఆమాట విని జనశృతి తన రాజధానికి తిరిగి వెళ్ళిపోయాడు.

రైక్వుల యడల ఇనుమడించిన శ్రద్ధతో జనశృతి వెయ్యి ఆవులు, ఒక సువర్ణహారం, ఒకరథం వెంటపెట్టుకువచ్చి ప్రణమిల్లి "భగవాన్ ఈ కాన్కల్ని స్వీకరించి తమ వుపాస్యదేవతోపాసనా పద్ధతిని నాకు అనుగ్రహించండి" అని ప్రార్థించాడు రైక్వులను.

"క్షుద్రుడా నువ్వుమళ్ళీ ఈ వస్తువులన్నీ నాకోసం తెచ్చావా? బ్రహ్మజ్ఞానం వీటి కమ్ముడుపోతుందా?" అన్నారు రైక్వులు.

జనశృతి మౌనంగా కూచుండి పోయాడు మరోమాట లేకుండా తదనంతరం జనశృతి ధనాధికాలయడల అహంకృతి లేదని ఆత్మదృష్టితో తెలుసుకున్న రైక్వులు జనశృతికి బ్రహ్మజ్ఞానాన్ని ఉపదేశించారు. రైక్వమహర్షి నివాసస్థలం రైక్వారణ్యంగా విఖ్యాతమయ్యింది.

(ఛాందోగ్యోపనిషత్ ఆధారంతో) ❀